R. No. M. 3152.

12 పేజీలు అర్థణా.

ప్రతిగ్రామం పత్రికల్తో నిండాలె. ప్రతిఒక్కరు చదువ కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను- — తిండిలేక మలమల మాడి చచ్చేది నేను- — రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 24—9—37. | సంచిక 39

# మదరాసు అసెంబ్లీ బడ్జటు సమావేశము-గ్రాంటులు.

## న్యాయ—కార్యనిర్వాహక శాఖలవిభజన.

ప్రధానమంత్రిగారు న్యాయ-కార్యనిర్వాహక శాఖలను విభజించకూడదనుచు కాంగ్రెసు ఇదివరకు కోరినంతమాత్రమున ఇప్పుడుగూడ విభజనము జరుపవలెనని చెప్పవీలులేదనియు, వెనుకటి పరిస్థితులకును, ఇప్పటి పరిస్థితులకును, చాలభేదము కలదనియు, దేశమున రాష్ట్రీయ స్వపరిపాలనము కలిగినను వారిక్రిందపనిచేయు అఖిలభాగక ఉద్యోగులపై అధికారములేదనియు, న్యాయశాఖోద్యోగులపై అధికారములేదనియు, న్యాయ కార్యనిర్వాహణశాఖలపూర్తిగా వేరుచేసినఎడల సర్వాధికారులు క్రిమినలు న్యాయశాఖోద్యోగులపై గూడ ప్రభుత్వమువారికేవిధమగు అధికారముకూడ లేకుండపోవుననియు, ఈవిధంగా రాష్ట్రీయ స్వపరిపాలనా రాజ్యాంగముద్వారా ప్రజలకు సంక్రమించిన స్వల్పాధికారము కొమంతకట్టాముగ మరికొంత పోగొట్టుకొనిన వారగుదుమన్నారనియు, రాజకీయ వాదుల అందుకంగీకరించుట ఉచితముకాదనియు, ఇదివరకు ప్రభుత్వకార్యనిర్వాహకశాఖ అని ప్రజల శత్రువులుగ పరిగణింపబడెడివారనియు, నేటి ప్రభుత్వము ప్రజలదగుటచే వారికట్టి భయము క్కరలేదనియు, వ్యవహార పరిష్కారమునకుగూడ న్యాయ కార్యనిర్వాహక విధుల రెంటిని కలిపియుంచుటవలన న్యాయపరిపాలనము ఎక్కువ సౌష్ఠవముగ నుండుననియు, కార్యనిర్వహణ సందర్భమున ఉద్యోగులు సంపాదించు అనుభవము న్యాయనిర్వహణమున సెక్కువ తోడ్పడుననియు, రెండుశాఖల విభజనవలన ప్రభుత్వ పరిపాలనావ్యయ మధికమగుననియు, పన్నులభారము హెచ్చుననియు, తెలిపిరి.

* * *

న్యాయశాఖా నిర్వహణమునకు రు 77,87200 గ్రాంటు యివ్వబడెను.

* * *

జైళ్ల పరిపాలనకు రు 22,61,900 లు కాంక్షను చేయుబడెను.

పోలీసు శాఖకు రు 151,58,500 లు కాంక్షను చేయుబడెను. ఈ డిమాండును ప్రధానమంత్రిగారు కోరుచు పోలీసువారిపై పూర్వంకంటె యిక ముందు తీవ్రమగు విమర్శలు చేయవలదనియు గూఢచారుల పద్ధతి సవరణ మైనదనియు, వారు యికముందు చేయవలసినపని చేరుగ నుండగలద నిరోధ, అహింసాతత్వము అంతయెక్కువగ ఇంకను దేశంలో అభివృద్ధి పొందలేదనియు, కాన పోలీసులలో యింకను అన్నిరకముల ఉద్యోగములు వుండుట అవసరమనియు తెలిపిరి.

* * *

విచారణ సాగనిస్తారా?




రాజాజీ!

ఇన్ని దౌష్ట్ర్యయోక్తులుగల జమీందార్లను
స్వేచ్ఛగా వదిలితే ఇంకా మమ్ముల
బతకనిచ్చి విచారణ సాగనిస్తారా?

గట్టిగొలుసుతో కట్టివేయవయ్యా!
మామీదకు రాకుండా.

ఎలెక్ట్రిసిటీశాఖ ఖర్చులకు రు 8,62300 లు గ్రాంటు నొసంగబడెను. పైకారా మెట్టూరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములకు పై మొత్తములో అధికభాగము వెచ్చింపబడును.

* * *

ఆంధ్ర కాంగ్రెసు వాదులతోగూడ సి.ఐ.డి. లు, ఇంకను పోవుటనుగురించి ప్రశ్నలు చేయబడెను. కే.వి. నారాయణరావుగారు ఆంధ్రరైతు యాత్రను సాగించుచున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సంయుక్త కార్యదర్శియగు కే. సత్యనారాయణ మూర్తిగారి సి.ఐ.డి రిపోర్టరు వెంట బడుచున్న విషయము నిజమేనాయని ప్రశ్నించిరి.

ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ దారాక్షితుల వెంట వారి వుపన్యాసములను వ్రాసుకొని నివేదించుటకు గాను సి.ఐ. డీలు వెళ్లుచుండుట నిజమని ప్రధాన మంత్రిగారు జవాబిచ్చిరి. ఇటులవెళ్లుట రైతులను బెదరించుటకు కాదనియు, దేశమున యేమి జరుగుచున్నదో తెలిసికొనుట ప్రభుత్వమువారి విధియగుటచే సభలలో జరుగు ఉపన్యాసములు వ్రాసుకొనుటకు వారు వెళ్లుచున్నారనియు తెలిపిరి.

* * *

## రివెన్యూ రికవరీఆక్టు మద్యనిషేధ చట్టము.

18 తేదీన అసాధారణ గజెటులో మద్రాసు ప్రభుత్వంవారు రెండు చట్టములను ప్రకటించిరి.

1. రివెన్యూ రికవరీ ఆక్టు ప్రభుత్వంవారి భూమిశిస్తు బాకీల వసూళ్లకు విక్రయించు ఆస్తిని ప్రభుత్వమే గాక కొనునపుడు కోర్టులో ధరావతు చెల్లింప నవసరంలేకుండా 1867 మదరాసు సిటి ల్యాండు రెవిన్యూ ఆక్టు సవరించుటకును.

2. మద్యనిషేధచట్టము:— రాష్ట్రమునందు కొన్ని తావులందు ముందుగను, తరువాత రాష్ట్రమంతటను, త్రాగుడు దురాచారము బాపుటకిది ఉద్దేశింపబడినది. మదరాసు అబ్కారీచట్టము ఆతావులందు అమలుజరుగదు. ఆ జిల్లాయందు వైద్యోపయోగములకు ఉపకరించుటకు సారాయి నిలువయుంచుకొనుటకు అవకాశముంచబడెను. అనుమానములేనివారికి దుర్వినియోగము చేయరని నమ్మకముగలవారికి సారా సీసాలు వుంచుకొనుటకు ప్రత్యేక అనుమతిపత్రము లొసంగబడును. క్లబ్బులకు లైసెన్సులు ఒసంగబడును. సారా ప్రచారకులు నియమింపబడుటకు చట్టమునందు అవకాశమొసంగబడెను.

శాసనసభల ఖర్చులకుగాను రు 886000 లు గ్రాంటు చేయబడెను.

జిల్లాపరిపాలనా కర్చులకు రెవిన్యూమంత్రిగారు రు 22464200 లు డిమాండుకోరుచు గ్రామపంచాయితీ పరిపాలన పునరుద్ధరించు విషయమున మంత్రివర్గము వారింకను పూర్తిగా నాలోచించి నిర్ణయమునకు రాలేదని తెలిపిరి. గ్రాంటు కాంక్షను చేయబడెను.

* * *

విద్యాశాఖకు రు 19847000 లు గ్రాంటును డాక్టరు సుబ్బరాయన్ గారు కోరిరి. ఇందుమీద మాట్లాడుచూ భారతీయులలో ఏకీభావమును, ఏకజాతీయతను, నెలకొల్పుటకు అన్నిప్రాంతముల ప్రజలను హిందీభాష నభ్యసింప ఉపయోగించుట అవసరమనియు, అందుకుగాను పాఠశాలలో హిందీపఠనమును ప్రవేశపెట్టుట అవసరమయ్యెననియు తెలిపిరి. రాజకీయ కారణములచే హిందీ కిట్టి ప్రాధాన్య మొసగబడెనని సమాధానమొసగుచు సభ్యులిచట సమావేశమైనది రాజకీయముల కేననియు, రాజకీయ కారణములచేతనే యనియు, లేనిచో పరిపాలన జరుపుటకు మంత్రులక్కరలేదనియు, కార్యనిర్వాహకోద్యోగులే ఇదివరకువలె పరిపాలన సాగించుచుండవచ్చుననియు తెలిపిరి. గ్రాంటు ఆమోదింపబడెను.

* * *

వైద్యశాఖకు రు 9124900 లు గ్రాంటును డా॥ టి. ఎస్. యస్. రాజన్ గారు కోరిరి. ఈ డిమాండుమీదవచ్చిన విమర్శలకు మంత్రిగారు సమాధానమిచ్చుచు ఆసుపత్రులలో పాశ్చాత్యవైద్యముతోబాటు ఆనరరీ వైద్యులపద్ధతి అనుసరించుటకు నిశ్చయించుకొనిరనియు, దేశీయులను ఎక్కువగ నర్సులుగ నియమించుట కుద్దేశించినారనియు, దేశీయ స్త్రీలకు అందులో అన్నిటికి వితంతువులకు శిక్షణయొసంగుటకు ఆలోచించినను ... టుచుందు నర్సుల ప్రయివేటు పాఠశాలలకు ఎక్కువమొత్తము ప్రత్యేకింపబడెననియు ఆయుర్వేద యూనానీపద్ధతుల ప్రోత్సహించవలెనను విమర్శలకు మంత్రిగారు సమాధానమొసగుచు ప్రభుత్వంవారుకూడ ఆవిషయమై ఆలోచించుచున్నారనియు అందుకై యీ యేడు ఎక్కువ మొత్తము ప్రత్యేకింపబడెననియు తెలిపెను.

కవర్ 7 వ పేజీ 4 వ కాలంలో చూడుము.

## పందలపాకలో రైతుల కూలీల దురవస్థ

### పిఠాపురం ఎస్టేటువారి దాడి.

మద్దూరి అన్నపూర్ణయ్య గారిట్లు వ్రాయుచున్నారు:—

పందలపాక రామచంద్రపురం తాలూకాలో నొక జమీందారీగ్రామము. అది పిఠాపురం ఎస్టేటువారిది. అచ్చటిప్రజలు చాలవరకు వ్యవసాయవృత్తిచే జీవించుచున్నారు. రెండు నాలుగు ఎకరాలు స్వంతము విల్లుకొనుటచ్చ చాలమంది అంతా కూలీలుగా పనిచ్చేయుచు జీవయాత్ర గడుపుచున్నారు. అచ్చటిరైతులకు కూలీలకు కాంగ్రెసుపై విశేష భక్తి గలదు. గతజిల్లాబోర్డు యెన్నికలలోను శాసనసభల యెన్నికలలోను పిఠాపురం మహారాజావారును వారి తాబేదారులును యెన్ని ప్రయత్నములు చేసినను యీగ్రామప్రజలు వారికి లొంగక తమవోట్లను కాంగ్రెసు అభ్యర్థులకే యిచ్చియుండిరి. శ్రీ ఊటుకూరి నరసింహారావు గారను కాంగ్రెసు ప్రచారకునిచే ప్రతివారము సభలర్పాటుచేసి తద్వారా దేశపరిస్థితుల నెప్పటికప్పుడు తెలిసికొని దేశవిషయములం దుత్సుకులై యున్నారు. కాంగ్రెసువాదులను రప్పించి ఉపన్యాసములు నిప్పించుచున్నారు.

### హెచ్చు పన్నులు.

పైకారణములచ్చే ఎస్టేటువారికి పందలపాక రైతులపైనను కూలీలపైనను సంపూర్ణాగ్రహము కల్గినది. రూపాయ 1 కి అణావంతు రెండణాలు చొప్పున మహారాజావారు పన్నులు హెచ్చించి వసూలుచేయ ప్రయత్నించుచున్నారు. ఎస్టేటు ఉద్యోగస్తులు గ్రామమునసబు కరణములు అప్పుడే యిబ్బంది పెట్టుచున్నారు. పందలపాకలోను మహారాజావారి జిరాయితీ సుమారు 11 వందల యెకరముల ఆయకట్టు భూములున్నవి. వాటిపై సుమారు 17 వేల రూపాయలు పన్ను చెల్లుతూ ఉన్నది. ఇదియే దుర్భరమని రైతులు భావించి పలుబాధలు పడుచుండగా "గోరుచుట్టుపై రోకలిపోటు" అన్నట్లు యీహెచ్చును రైతులు భరింపజాలక తహతహపడుచున్నారు. ఈ దారుణమును కాంగ్రెసు మంత్రివర్గము ఆపుచేయునని రైతులు కొండంత ఆశతో మంత్రివర్గమునకు మహాజరును పంపుకొన్నారు.

### కూలీలపైకూడ పన్నా?

ఇక కూలీల దురవస్థ చెప్పనలవికాదు. ఆ ఊర్లు అసలు మిసహా పుంతమీద ఎప్పుడు 60, 70 యేళ్ల క్రితం కూలీల తండ్రి తాతలు పూరిండ్లు కట్టుకొని కాపురంచేస్తున్నారు. ఆపుంత పిఠాపురం యెస్టేటు వారిదనిన్ని అందుచే యీ కూలీలు యిల్లుకట్టుకొనియున్న నివేశనస్థలమును సెంటు 1 కి రు 10 లు చొప్పున క్రయమునకు తీసికొనవలెనని లేక సెంటు 1 కి సాలు 1 కి రు 8 ల చొప్పున పన్ను యిచ్చుకొనుటగాని కూలీలు జరిపించవలెనని నిర్బంధించుచున్నారు. ఈ అసుఖమినహా పుంత జిల్లాబోర్డుదా? ఎస్టేటుదా యని కొంత వివాదమున్నట్లు తెలియుచున్నది. ఇంతకాలము ఊరుకొని యిప్పుడు యీకూలీలు గతఎన్నికలలో కాంగ్రెసువారికే ఓట్లిచ్చిన పిమ్మట, కేవలము యీనిరాధారులపై ఎస్టేటువారు కూడ ఆగ్రహముకల్గుట కడుహేయమని చెప్పవలసియున్నది. ఇట్టి కష్టములనుండి రైతులను, కూలీలను తప్పించుటకు వెంటనే కాంగ్రెసుసంఘములు పూనుకొనవలెనని కోరుచున్నాను.

## మద్రాసు మంత్రులను మోపాడు ప్రాజెక్టు రైతుల డెప్యుటేషన్.

మోపాడు ప్రాజెక్టుయొక్క దుస్థితినిగూర్చి యీనెల తే 3 దిన రివిన్యూమంత్రిగారికిని, పబ్లిక వర్క్సు మంత్రిగారికిని, ప్రాజెక్టు రైతుల అపోజిషన్ తరఫున బత్తిన పెరుమాళ్లునాయుడు యం. యల్. ఎ. గారును తెంగరాజు సుబ్బరామయ్య గారును, తూమాటి వెంకటప్ప నాయుడు గారును నొక మెమొరాండము దాఖలుచేసిరి. ప్రాజెక్టు విషయమై యిప్పటివరకు వుండునట్టి కష్టములను పరిశీలించి తగువిచారణ గావించెదమని చెప్పిరి.

### మెమోరాండములోని విషయములు.

ప్రామిస్ ప్రాజెక్టువర్క్సుగా 1903 సంలో పని ప్రారంభింపబడి 1918 సంలో రిజర్వాయరు పూర్తిగాబడినదని న్ను, అప్పటినుండి యిప్పటివరకు రేండు నాల్గుసారులో యీచెర్వునిండి అలుగు పారినదనియు, యీచెర్వులోనికివచ్చు వరద చాల దనియు, ప్రతిసంవత్సరం పంటలు పండక రైతులు చాల నష్టములపాలై పోవుచున్నారనియు, కాన చెరువు ప్రతిసంవత్సరం నిండునట్లు తగునీటివసతులకై సదుపాయము కలుగచేయవలసినదనియు, నీటి తీర్వ చాల జాస్తిగానున్నదిగాన వెంటనే తీర్వ రేటును తగ్గించవలసినదనియు దారిమార్గములు లేనందున బండ్లు రాకపోకలకు చాల యిబ్బందిగా నున్నదనియు, యిదివరలో రోడ్డువేయదలచి సర్వే చేయబడి నిలిచిపోయిన చింతలదేవి బొట్లగూడూరు రోడ్డుల త్వరలో వేయించవలసినదనియు, గవర్నమెంటువారి యాలములో కొనిన భూములను ఆయకట్టులోనుండి తొలగించి క్రొత్తగా వెంకటగిరివారికి రాబడిన బొట్లగూడూరు చెర్వు తోట్టు సుమారు యం 850 లు ఆయకట్టులో చేర్చుట చాల అన్యాయమనియు, మొదట నిర్ధారణకాబడిన ఆయకట్టు యం 12000 లు యిప్పుడు యం 6000 లుగా చేసి, పాయదల అగుచుండిన భూములను తొలగించి వెంకటగిరి రాజాగారికి రాబడిన యం 850 లు సదరు యం 6000 లలో చేర్చుట చూడ చాల వింతవిషయమనియు మొదలగు విషయములలో మెమోరాండమును దాఖలు చేయుచు యీవిత్తువిషయములు విచారించుటకు నొక కమిటీని వెంటనే అపాయింటు చేయవలసినదిగా కోరిరి. మంత్రులు యీవిషయమును శ్రద్ధగా విని త్వరలో అన్నివిషయములు విచారించెదమని నుడివిరి.

—స్వకీయ విలేఖరి.

### కనిగిరి తాలూకా గ్రామోద్యోగుల మహాసభ.

కనిగిరితాలూకా గ్రామోద్యోగిసంఘ మహాసభను జరుపుటకు ప్రెసిడెంటుగా డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారికి ఆహ్వానమంపబడినది. వారివద్దనుండి జవాబురాగానే వివరములు ప్రకటించబడును.

బి. శంకరయ్య,
ప్రెసిడెంటు.

"తమిళ్ అరసు" పత్రిక సంపాదకుడు మాసిలామణి మొదలియారు, బషీరు అహమద్ సయ్యద్ గారలు కాంగ్రెసులో చేరిరి.





డాంగ్రేగారి బాలామృతము
ఏమి చేయును?

డాంగ్రేగారి బాలామృతము.
(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

డాంగ్రేగారి బాలామృతము.
(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

డాంగ్రేగారి బాలామృతము.
(3) బిడ్డల పండ్లను శుభ్రముగనుంచును.

ప్రొప్రయిటర్లు:
కె. టి. డాంగరే అండ్ కంపెని.
బొంబాయి 4.

నెల్లూరు పర్మనెంటు ఫండు, లిమిటెడ్.

ఈ ఫండు పర్మనెంటు డిపాజిట్లు క్రింద విధముగ తీసుకొనబడును. యితర వివరములు ఫండు ఆఫీసులో ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

1 సం॥ డిపాజిట్టుకు రు. 100 కి 1 సం॥ వడ్డీ రు 4—0—0.
2 సం॥ డిపాజిట్లకు రు. 100 కి 1 సం॥ వడ్డీ రు 4—8—0.
3 సం॥ అంతకుపైనడిపాజిట్లకు రు 100 కి 1 సం॥ వడ్డీ రు 5—0—0.

బి. ఆదిశేషయ్య,
సెక్రటరి.

మదనకామేశ్వర లేహ్యాం





బలహీనుల పాలిటి సంజీవి. మేహము, నిర్వీర్యత్వము, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలవాడుడు. 20 తులములు డబ్బీ రు. 1—4—0.

రోహాపుష్ప లేహ్యము

అజీర్ణము. గర్భాశయమున మలబద్ధమును ఖండించి కాలవిరేచనమును కలిగించును. 16 తులముల డబ్బీ రు.0—10—0 ఇంకా అనేక ఔషధములు గలవు. కోరిన వార్కిపంపుదురు. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

పి. కె. ఎ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి— నెల్లూరు జిల్లా.

## వెంకటగిరి రైతులకు ముక్కుతాళ్లను తగిలించుట

కృత్రిమమాయా అప్పులబజారు.

వెంకటగిరి యస్టేటులో ఇప్పుడు కె. రంగస్వామినాయుడుగారిని, అభివృద్ధిశాఖా మంత్రిగా నియమించి (కోఆపరేటివ్) సహకార సంఘ ... బ్యాంకీలు స్థాపించి సదరు బ్యాంకీ ... యస్టేటురైతులకు అప్పులిప్పించుటకు ...ట్లు జరుగుచుండే విషయము అంద... విషయమే.

సదరు బ్యాంకీలో అప్పుతీసుకొను యస్టేటు రైతులయొక్క, యావదాస్తి సదరు బ్యాంకీకి తనఖాపుచవలయును. తీసుకొనిన అప్పులో రాజాగారికి ఇప్పటివరకు వుండు యస్టేటు పాతబాకీ చెల్లుపెట్టుకొని మిగిలితే అప్పుతీసుకొన్న ఆసామికి బట్వాడా చేయబడును, అప్పుఫారం మీద జమీందారీ అధికారులు వారి బాకీలు జమాచేసి సర్టిఫికేటు లేనిపిదప అప్పుయివ్వబడదు. ఈ అప్పువల్ల జమీందారునివారికి పాతబాకీలు జమాలు అగుటకున్నా ఇకమీదట దేవకరవు వుండినను సులభముగానిస్తు జమాలు అగుటకున్న, పన్నిన కృత్రిమ, మాయా అప్పులబజారు.

అప్పుతీసుకొన్న రైతుకు రాజాగారి బాకీలు జమాలు చేసుకొని మిగిలితే యేఆణాలో రైతుకు బట్వాడా కాబడును. అప్పుతీసుకొన్న పిదప యెప్పుడేగాని యేతకరవువుండినను, కిస్తుకాలమునకు చెల్లించక తప్పినయెడల స్థిరాస్తి జప్తీలు జరిగించి ఒక నకలు బ్యాంకీవారికి పంపించిన పిదప అప్పును బ్యాంకీవారు 15 దినములు వాయిదాలో రైతును కిస్తుభాగ్యలు, సహా చెల్లించవలసినదనియు, అట్లు చెల్లించకపోతే బ్యాంకీవారు చెల్లించి, యస్టేటుమొత్తం అనగా అప్పునిలవరం, కిస్తు సహా రాబట్టుకొందురు. అప్పును రైతు రెండుమొత్తములను కట్టుట రెండూ లేక వున్న యావదాస్తిని కోలుపోవుటయో కటస్తముగాక లదు. ఇది జమీందారీ రైతులు నోకరుకునక వీలు లేకుండా, ఇప్పుడు పాతబాకీలు జమాలు అగుటకున్నా ఇకమీదట కిస్తులు సులభముగా జమాలు అగుటకు బహుదొరాచనలో పన్నిన మాయా పన్నగము. అట్లుగాకుండిన రాజాగారు వున్న పాతబాకీలలో ఇంతమొత్తము తగ్గించుతామని గాని, అప్పుపొందిన ఆసామీధామములపైన పట్టువాక్కిని వదలుకొన్నామని గాని, ఇకమీదట అధిక కిస్తులను తగ్గించుతామనిగాని ప్రచురణ చేయలేదు. యోచింపుడు! జాగ్రతపడుడు!! ఈ మాయా బజారులో పడకుడు. రైతులందరు సంఘముగా చేరి, యోచించి అప్పులను పొందుడు. ఇదితో జేర్ల గొర్రెలను వింద నొసర్చినట్లున్నది. గమనింపుడు. రైతును చిక్కులలో త్రోయుటకు ప్రయత్నమిది. గమనించి అప్పులదరఖాస్తును దాఖల్ చేయుడు.

—వెంకటగిరి రైతు.

### బురదగాలికొత్త పాళెం

గ్రామపెద్దలు గ్రామంలో వుండే బక్కబడుగును అందర్ని న్యాయదృష్టితో పాలించాలెగాని మాటసాగిందని అక్రమాలను పూనడం న్యాయము కాదు.

శివాలయజరు వుంటే రాజాగారున్నారు రైతున్నాడు, మీకెందుకయ్యా ఆశెట్టిని భయపెట్టడం

—సత్యవాది.

## ఆంధ్రాటాకీస్ వారి క్రొత్తఫిలిం

"సత్యనారాయణ వ్రతం"

ప్రథమంలో ఆంధ్రాటాకీసువారు "భక్త పుండరీక" కథను ఫిలిం తీయసంకల్పించి షూటింగు ప్రారంభించారు. కొన్నిసీనులు పూర్తి అయిన పిమ్మట, ఆఫిలిములోని ముఖ్యపాత్రధారులకు అకస్మాత్తుగా అస్వస్థత కలుగుటచేత, తాత్కాలికంగా షూటింగు ఆపుచేయవలసిన అవసరం ఏర్పడింది.

పైకారణంచేత అనవసర కాలయాపన కాకుండా, శ్రీ సి. పుల్లయ్యగారు యావదాంధ్రలోకానికీ పరమపూజ్యమైన "సత్యనారాయణవ్రతం" కథను ఫిలిము తీయ ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని ముఖ్యమగు సీనుల షూటింగు పూర్తి అయినది కథాప్రాశస్త్యమే కాకుండా, ఈఫిలిములో అనేక చోట్ల అపూర్వమైన ప్రకృతి దృశ్యములు కనుల పండువ కల్పించగలవు.

"శ్రీసత్యనారాయణ వ్రతం" తో పాటు "కాముల పేట" అను చిన్న సోషల్ కామెడీ, ఒక టాపికలు, ఒక ఎడ్యుకేషనల్ పాట్టు మొదలైన పలురుచుల ప్రోగ్రాం చేర్చబడును.

---

తేనెటీగలు కొన్ని మొక్కలపైచేరి తేనెగూళ్లను కట్టుచున్నవిగాన, రష్యాలో ఇవి అన్ని మొక్కలపై యుండుటకును, పుష్పముల రంగులు మార్చుటకును పరిశోధనల ప్రారంభించిరి.

## ఒకమర్డరు

వెంకటగిరి యిలాకా మోపూరుమజరా కమ్మవారిపాలెంలో పబ్బయానాయుడిశెట్టి తే4-9-37ది ఉదయం 8 ఘంటలకు మర్డరుచేయబడ్డాడు. యీ సందర్భంలో భార్య మంగమ్మను, కొడుకును హనుమంతును యిద్దరు కొడుకులవాండ్లను ఒకగాజులవాడిని అరెస్టుచేసిరి. కేసు పోలీసు దరియాప్తులోనుంది.

—ఒకవిలేఖరి.

## కావలి డి॥ ము॥కోర్టులో

స్మాలు నెం 189 OF 1937 కు

1. సోమిశెట్టి పిచ్చయ్య.
2. గునుపూడి సుబ్బరాయుడు. } :-వాదులు

ఎదిరి

దోర్నాదుల కోటయ్య — ప్రతివాది.

యీ నెంబరున వాదులు ప్రతివాదిమీద లావాదేవి లెఖతాలూకు బాకీ రు 60-0-0లకు దావా చేసి యున్నారు ప్రతివాదికి నోటీసు నిమిత్తము తే11-10-1937దికి వాయిదా నిర్ణయించబడియున్నది. సదరు వాయిదా రోజున పగలు పదిగంటలకు ప్రతివాది స్వయముగా కోర్టుకు హాజరయిగాని లేక వకీలు ద్వారాగాని తనకుగల ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల వాయిదారోజున ప్రతివాది పరోక్షమందు దావా తీర్మానించబడును.

కావలి 17-9-1937. } దేశభట్ల రంగయ్య బి. ఏ., ప్లీడరు.


ద్వాపరయుగము

పౌరాణిక ప్రణయగాథ

ఆచార వ్యవహారముల ఆరంభము.

రాధాకృష్ణ - (తెనుగు)

- శ్యామసుందర్ (అరవము)

విశేష ధనమార్జించుటకు అమూల్యావకాశము.
కొలదిగా మిగిలియున్న వాటాల కొనుటకు పెట్టుబడిదారులు.
నెల జీతములపై విద్యావంతులగు నటీనటులు
శాస్త్రజ్ఞులు — కావాలి
కావాలి

ప్రతిభావంతులగు నటీనటులు

ప్రజాభిరుచికి తగినకథ

అనుభవజ్ఞుల దార్శకత్వము.

ముక్తి! భక్తి!! రక్తి!!! అన్నీ.

లక్ష్మీ సినీటోన్ లిమిటెడ్,
146 బ్రాడ్వే, మదరాసు.
ఆంధ్ర బ్రాంచి : రాజమండ్రి.

ప్రతిచోటా ప్రతినిధులు కలరు.

వివరాలకు వెంటనే వ్రాయుడు.

# జమీన్ రైతు




## నెల్లూరు ముచ్చట్లు.

(విమర్శకుడు)

### ప్రొఫెసరును కొట్టుట.

మొంటిసెన్యకళాశాల ప్రొఫెసర్ అంజన్ గారిని అండాల్ ఎన్.కర్సీనువారు కొట్టినారని అంజన్ గారుచెప్పుచున్నారు. జిల్లాలో పలుకుబడిగలిగిన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారివంటి పెద్ద వారికి, అప్తుడై, ప్రజాసేవ, స్వతంత్ర పత్రికల్తో శాస్త్రాస్త్రో సంబంధంకలిగి పరిమంటికి తెలిసిన, వయవృద్ధున్న ఒకవ్యక్తికే నెల్లూరుపట్టణంలో పది మందిలో యింతదౌర్జన్యంజరిగితే అలాటోపుగాండ్ల విషయంలో క్కాడోక్కా! ఆదెబ్బలుతిని అనారోగ్యంతో మూలిగే ఆవ్యక్తినిచూస్తే జాలికలుగుతుంది. వ్యక్తిఏపక్షీయుడైనా ఈలాంటి దౌర్జన్యంజరిగినప్పుడు అందరు ఖండించాలసిందే! అధికార్లు ఈవిషయంలో శ్రద్ధపుచ్చుకొంటారని మాయభిప్రాయం

### అబ్బో! లక్షయ్యా?

[illegible] పాపాలుఆయింవన్న"ట్లు [illegible] ఒగ్గంపల్లి లచ్చయ్య [illegible] హెడ్ గుమాస్తాపని [illegible] రామయ్యడా! అబ్బో!'

### [illegible] బత్తా

ఎడ్యుకేషన్ కౌన్సిలు సభ్యులున్నా, జిల్లా బోర్డు మెంబరున్నా, కందపద్యాలు వ్రాయగలిగిన కవీశ్వరుడున్నా, ఎస్టేటు మిత్రుడున్నా, కంట్రాక్టులు ఇప్పించే తోటుకంటే దేవిరెడ్డి శ్రీరాములు రెడ్డిగారు ఎడ్యుకేషన్ కౌన్సిలు మెంబరుగా రెండుమార్లు బత్తాలు పుచ్చుకొన్నాడనీ, [illegible]బ్బాయినాయుడుగారి రాజ్యం అంతరిస్తున్నదని [illegible]ని అధికబత్తా కనిగిరి ట్రెజరీలో కట్టబోతే [illegible] ఆఫీసువారు కట్టుకోలేదని కనిగిరి కాంగ్రెసువారంటున్నారు. అబ్బాయినాయుడు గారి రాజ్యమా! ఇది నిజమేనా?

### చేర్ మేకాలనో?

స్వస్థానవాసులు అనే కారణంచేత మునిసిపల్ కమీషనర్లను మార్చింది నిజమైతే చేర్మెన్లను కూడామారుస్తారా?

### సంస్కృత కళాశాలగారు.

ఇంగువ శ్రీకృష్ణయ్యగారి సమాధానాన్ని చూచినాము. పోనీ! పూడేటి అచ్చమ్మగారు దానంచేసిన యీ 6 ల మాగాణిలోని వరుమానం నుండి అయినా బ్రాహ్మణేతర విద్యార్థులకిందికి అవకాశం కల్పిస్తారా?

• • •

కుమారరాజాగారి గుణగణాలను అహర్నిశం ప్రస్తుతించే స్థాయి ప్రెసిడెంటుగారు అనారోగ్యంతో చాలకాలం వెళ్ళబుచ్చుతున్నారు. బోర్డు స్కూళ్లలో విద్య సంపూర్ణంగా పడిపోయింది. ఉపాధ్యాయులదేమున్నా ఉంది. స్వయంరాజా స్వయంమంత్రి. వీరిమీద తనిఖీఏది? ప్రెసిడెంటుగారు ఏపీ మెంబర్ల ఏరియాలోని స్కూళ్లను ఆయా మెంబర్లు తనిఖీ చేసేట్టన్నా ఒకవుత్తరువు ప్రసాదించకూడదా? రామ! రామ!! ఏమి గ్రహచారం మొచ్చిందిరా ఈశ్వరా!

### నామినేషన్లు.

జిల్లాబోర్డులకు బొబ్బిలిరాజా-రెడ్డినాయుడుగారలు ప్రసాదించిన నామినేషన్లు ఎగిరిపోతున్నవి. ప్రాతినిధ్యంలేని పెద్దల్లు తరగతులకుమాత్రం తక్కువ మెంబర్లుచేరి కాలప్పుకోవచ్చు. ఈ దెబ్బతో విశ్వామిత్ర సృష్టిన్యాసులంతా ఢీంకొడతారు. ప్రథమకబళం మా గోయిందన్నగారేనా?

* * *

హార్తుబోర్డు బొంత ఒకచేర మాగోయిందన్నగారికొస్తే ఎవరికిదారుకుతుంది? — ఈ ప్రశ్న చాలాచిక్కుల్లో కూడుకొన్నది. దీన్ని ఈవాడే చర్చించడం అంతఃకలహాలకాకర మవుతుందేమో! ఈనిర్ణయం పార్టీమెంబర్లుగాదుచేసేది. జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డువారు! ఈ కారణంతోనైనా కాంగ్రెసుమెంబర్లను చేర్చి ప్రాతినిధ్యం సంపాయించుకోండి. వెనుక దేవులాడితే ఏమిలాభం?

* * *

కొడూరుపాడు కూలీలసమ్మె తీవ్రగా తలెత్తిందట. పాపం! లేబరు ఆఫీసరు కృషినిరుపయోగమైంది. రాజీయిరుపక్షాలవారు హృదయపూర్వకంగా అనుకుంజర్పాలగాని ఒకరు మాత్రమే కావాలంటే జరుగుతుందా? రైతుమహాశయుల్లారా! కాలంమారినప్పుడు మీరుమారకపోతే మిమ్ములను విరుగదోసి కాలంవెళ్ళిపోతుంది. కర్షకులు-కార్మికులు అవినాభావ సంబంధంకలవారు. వీరిరువురు ఏకమైతేగాని స్వాతంత్ర్యరథం కదలనంటుంది; పల్లెటూరు చక్రాలు తిరగవు. కావున కార్మిక యువగాన్ని అలగావాన చేసుకోవాలె. లేకపోతే నిష్ఫలం!

## చిల్లమూరు కట్టెలకేసు తోసివేశారు.

బత్తులవెంకయ్య అనే రాజాగారి రివిన్యూ ఇన్ స్పెక్టరు చిల్లమూరు రైతులు తింగంశెట్టి రామయ్య మరియు వెంకటసుబ్బయ్యగార్లపై రెండు బండ్ల కట్టెలు 24-8-37 రాజాగారి అడవిలో కొట్టినట్లు సూళూరుపేట సబ్ మేజిస్ట్రేటువారి కోర్టులో 31-8-37 కేసు దాఖలుచేశారు. ప్రమాణపూర్వకపు ఫిర్యాదులో కత్తిని ముద్దాయిలవల్ల పట్టుకొనియున్నామనియు విచారణకాలంలో హాజరుపెట్టుతామనియు వ్రాసియుండికూడా దాఖలు పరచలేదు. కారణం అడిగితే వాచర్లదగ్గర ఉండింది కత్తి అని అన్నారు. ఆవాచర్లనుగూడ సాక్షులుగా విచారించారు. కత్తిమాత్రం హాజరుపెట్టలేదు. కేసుజరిగిన 7 రోజులపిమ్మట దావా దాఖలు ఆలస్యం ఎందువల్ల అనిఅడిగితే ఎస్టేటు ఉత్తరువు తొందరగా రాలేదన్నారు. నేరం జరగగానే ఉత్తరువు కొరకు ఇన్ స్పెక్టరు వ్రాసినట్లుగాని ఆలస్యంగా వచ్చిన ఉత్తరువునుగాని హాజరుపెట్టలేదు. నేరం ముందురోజు ఇన్ స్పెక్టరు చిల్లమూరుపోయినాడట; ఆరాత్రి వాచర్లు సరిగా అడవి తనిఖీచేయడంలేదని తిట్టినాడట. మరునాడు మధ్యాహ్నం 12 ఘంటలకు నేరాన్ని పట్టారట.

పట్టుకొన్నది ఇద్దరువాచర్లు రివిన్యూఇన్ స్పెక్టరు. రాత్రికి ఒకవాచరు మాత్రమే వ్రాతకపోట్ల తన సంతకంలేకుండా ఇన్ స్పెక్టరు వెంకయ్య చేతికిచ్చాడట. దాన్ని కరణంవ్రాసి తానే చేవ్రాలుచేశాడు. ఆరిపోర్టుకూడా కోర్టులో దాఖలుకాలేదు. కొందరు సాక్షులు నేరం జరిగింది కీర్లు నీళ్లలో పడే రోజన్నారు. కొందరు ముందురోజన్నారు. నేరస్థలం రాజాగారి అడవి హద్దుకాలువకు వెలుపల అని ఒకసాక్షిఅన్నాడు. అట్లయితే నేరమేది? ఒకసాక్షి నేరస్థలం కాలువకు తూర్పు అన్నాడు. మరొకరు పడమర అన్నాడు. వాచరు వ్రాసియిచ్చిన ప్రథమ రిపోర్టులో సాక్షులపేర్లు వ్రాయలేదట. అసెంబ్లీ ఎన్నికలలో ముద్దాయిలు వెంకటనారాయణరెడ్డి గారికి ఓట్లుఇప్పించినందువల్ల ఓట్లపిమ్మట వెలకు ఈకేసు పెట్టినారని, తాము పారా వీరరాఘవయ్య అనే అగ్రహారందారుదగ్గర కట్టెలు కొన్నామని రసీదు ముద్దాయిలు దాఖలుచేసి పదరు వీరరాఘవయ్యను ఇంక సలుగురిని డిఫెన్సు విచారించారు.

మేజిస్ట్రేటు శ్రీయుత నరహరిశాస్త్రిగారు ముద్దాయిలు నేరస్థులుకారని తీర్పుచెప్పి ఫిర్యాది తెచ్చిన కేసు 20-9-37 తేదీన తోసివేసినారు.

సుబ్రహ్మణ్యయ్యగారు, వై. హనుమంతరావు గారలు ఫిర్యాదిపక్షమున ప్లీడర్లు.

వెన్నెలకంటి రాఘవయ్యగారు బి.ఎ.,బి.ఎల్. ముద్దాయిల పక్షమున వాదించారు.

—ఒక విలేఖరి.


## అద్భుతప్రశ్న.

కేరళ జ్యోతిష్యం

మీరుకోరే ప్రశ్నకు సమాధానాలు మీయెదుట మీరిచ్చిన కాకితంమీద దేవత వ్రాసిచూపును.

దొంగతనం జరిగిన 24 గం॥ లో పల అయినయెడల దొంగతనము చేసినవారిపేరు- రూపము చూప బడును.

ప్రశ్న పెద్దగా అడుగుతుంటే సమాధానాలు అడిగేవారి చెవులో టెలిఫోనులో మాదిరి వినబడును.

వివరం:—

ప్రశ్నలు అడిగేవారు కాకితంమీద వ్రాసి పీటక్రింద పెట్టవలెను. పీటమీద స్థాంబాళంలో నీళ్లుపోసి ఆ నీళ్లల్లో ప్రశ్నకులిక్కే కాకితాలు ముంచబడును. వెంటనే ఆ కాకితాలమీద అక్షరాలు —తమంతట అవి వ్రాసి కనుపడును.

ఆది, సోమ, మంగళ్వారములు జమీన్ రైతు ఆఫీసులో ఉండును.

6 ప్రశ్నలకు రు 1—9—0. టెలిఫోను ప్రశ్నకు రు 25—0—0

వివరములు జమీన్ రైతు ఆఫీసులో

జమీన్ రైతు ఆఫీసు,
దండువారివీధి, నెల్లూరు.

కె. రామయ్య,
ప్రశ్నకుడు.


Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, 92 Danduvari St, Nellore.